## అధికారులు పనితీరు మార్చుకోవాలి

### మండల కార్యాలయ సందర్శనలో ఎమ్మెల్యే రాగమయి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

వేంసూరు, జూన్ 10: అధికారుల పని తీరుపై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు పనితీరు మార్చుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అధికారులకు సూచించారు. సోమవారం తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును వారం రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పకుండా ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కారం చూపాలన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, గొర్ల వెంకటప్పరెడ్డి, జగన్మోమన్‌రావు, ఎండీ ఫైజుద్దీన్, మందపాటి రాఘవరెడ్డి, బండ వెంకటేశ్వరరెడ్డి, బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, మల్లెల్లి నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

బస్ ఫిట్‌నెస్‌ను తనిఖీ చేస్తున్న ఎంవీఐ

సత్తుపల్లి, జూన్ 10: పాఠశాలలు పునఃప్రారంభం కానున్న దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి అని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ యోగేశ్వర్‌జాదవ్ అన్నారు. సోమవారం ఆయన పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేశారు. అనంతరం తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి బస్సులో ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, రేడియం స్టిక్కర్లు, హ్యాండ్‌బ్రేక్ తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థులను బస్సులో పాఠశాలకు వెళ్లేటప్పుడు, దించేందుకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వారిని జాగ్రత్తగా ఇంటి వద్ద దింపేలా యాజమాన్యాలు చూడాలని సూచించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి : మంత్రి

వీసీలో పాల్గొన్న జిల్లా అధికారులు

ఖమ్మం జూన్ 10 : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీజనల్ వ్యాధులు, వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రి హైదరాబాద్ నుంచి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల నష్టం కలగకుండా ముందస్తుగా శిథిలమైన, కూలిపోయే దశలో ఇండ్లను గుర్తించి వెంటనే కూల్చి వేయాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించి.. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జడ్పీ సీఈవో ఎస్.వినోద్, డీఆర్‌డీవో సన్యాసయ్య అధికారులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం

సత్తుపల్లి, జూన్ 10: పట్టణంలోని వెంగళరావునగర్‌లో గల శ్రీబ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో దాతలు సోమవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు, దాతలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠను జయప్రదం చేయాలి

తిరుమలాయపాలెం, జూన్ 10: మండలంలోని హస్నాబాద్‌లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠను జయప్రదం చేయాలని గ్రామపెద్దలు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో సోమవారం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బండారు పాపిరెడ్డి, మాగి వెంకటయ్య, మాగి బాలకృష్ణ, వెంకన్న, యాతాకుల నాగేశ్వరావు, మాగి విజయ్, మూడు రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావుకు ఎమ్మెల్యే నివాళి

వైరారూరల్, జూన్ 10: మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో పూనాటి వెంకటేశ్వరరావు దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో శీలం వెంకటనర్సిరెడ్డి, దాసరి దానియేలు, వడ్డే నారాయణరావు, పమ్మి అశోక్, పాలేటి నర్సిం

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సురభి లావణ్య, W/o : వెంకటేష్, వయస్సు :** 32 సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** పిండిప్రోలు గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా అశ్వారెస్సుర రిజిస్ట్రార్ మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు రెవిన్యూ పరిధిలోని, పిండిప్రోలు గ్రామ పంచాయితీ పరిధిలో గల ఇ.నెం. 7-16 (అసెస్మెంట్ నెం. 767) స్థలము విస్తీర్ణం. 242.03 చ॥గ॥, లేదా తత్సమాన 202.97 చ॥మీ॥ అందు నిర్మించబడిన ఎ.సి.షీట్ రూఫ్ గృహము కట్టడపు వైశాల్యం. 254.90 చ॥అ॥, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, టి.యస్.ట్రాన్స్‌కో ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ మరియు అందుగల సమస్త ఫిక్చర్స్ సహితముగా **డాక్యుమెంట్ నెం. 1242/2024** గల ఈ విక్రాయస్తికి సరిహద్దులు : **తూర్పు:** రాయండ్ల ముత్తయ్య గారి గృహము. **పడమర :** బి.రాములు గారి గృహము, **ఉత్తరం :** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** లచ్చమ్మ గారి గృహము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## పంచాయతీ కార్మికుల ఆందోళన

వైరాటౌన్, జూన్ 10: కారేపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు గత సంవత్సరం నవంబర్ నెల నుంచి ఇప్పటి వరకు జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడినా మా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అనంతరం ఎంపీవో పర్వీన్ కైసర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. షేక్ హుస్సేన్, కొమరయ్య, వెంకటేశ్, మోతిలాల్, భాస్కర్, సూర్యనారాయణ, సుల్తానా, పద్మ, రాందాస్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# ఎంఆర్‌పీకే క్రయవిక్రయాలు జరపాలి

### కూసుమంచి డివిజన్ ఏడీఏ విజయచంద్ర

విత్తన షాపుల్లో తనిఖీలు చేస్తున్న ఏడీఏ విజయచంద్ర

ఖమ్మం రూరల్, జూన్ 10: ఎంఆర్‌పీ ధరలకు అనుగూణంగా విత్తన క్రయవిక్రయాలు జరగాలని కూసుమంచి డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు ఎస్ విజయచంద్ర అన్నారు. సోమవారం మండలంలోని తల్లంపాడు గ్రామంలోని విత్తన ఎరువుల షాపులు, గోడౌన్‌లో ఆయన ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రిజిస్టర్లు, ప్రదర్శన బోర్డులను, స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తన, ఎరువుల షాపుల యజమానులు నిబంధనలకు అనుగూణంగా క్రయవిక్రయాలు చేపట్టాలన్నారు. లైసెన్స్ కలిగిన డీలర్లు సమయంలోపు తమ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, ఏఈవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి : ఎరువుల షాపులో తనిఖీ చేస్తున్న ఏవో ప్రసాదరాజు

### ఎరువులు, విత్తన షాపుల్లో తనిఖీలు

పెనుబల్లి, జూన్ 10: పెనుబల్లిలో ఎరువులు, పురుగు మందుల విత్తనాల షాపుల్లో మండల వ్యవసాయాధికారి ప్రసాదరాజు సోమవారం తనిఖీలు చేపట్టారు. విత్తనాలు, పురుగు మందుల స్టాక్ నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విక్రయించే విత్తన ప్యాకెట్ వివరాలు నమోదు చేస్తూ రిజిస్టర్ నిర్వహించాలని, ప్రతి బిల్లుపై రైతు పూర్తిపేరు, ఫోన్‌నెంబర్, లాట్‌నెంబర్, తయారు తేదీ, గడువుతేదీ నమోదు చేయాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదులను పంట చివరి కాలం వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. విత్తనాలను లూజ్ ప్యాకెట్లు, గుడ్డసంచుల్లో విక్రయించేందుకు అనుమతి లేదన్నారు. కార్యక్రమంలో విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

సత్తుపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ఎంఈవో

చింతకాని : ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈవో శ్యాంసన్

సత్తుపల్లి, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయని, ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేస్తారని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కల్లూరు ఎంఈవో దామోదరప్రసాద్ తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం మండలంలోని చెన్నూరులో బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో చెన్నూరు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మధు, చెన్నూరు హెచ్‌డబ్ల్యూ హెచ్ఎం నాగు, చెన్నూరు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం క్రాంతికుమారి, వెంకటాపురం హెచ్ఎం వై అప్పారావు, రావికంపాడు పాఠశాల హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఆలీ, అప్పారావు, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

చింతకాని, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులతో కూడిన విద్య అందిస్తున్నారని ఎంఈవో ఎం శ్యాంసన్ సోమవారం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పందిళ్ళపల్లి గ్రామంలో హెచ్ఎంలు, ఏఏపీసీ చైర్మన్‌ల ఆధ్వర్యంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని తల్లిదండ్రులకు వివరించారు. మండల వ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల్లో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఆయకట్టు కాల్వలు మరమ్మతు చేయాలి

ఇరిగేషన్‌శాఖ డీఈ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

వైరాటౌన్, జూన్ 10: మండలంలోని వైరా రిజర్వాయర్ ఆయకట్టు, సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న కాల్వలు సత్వరమే మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం, రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వైరా ఇరిగేషన్‌శాఖ కార్యాలయం ఎదుట రైతులు సోమవారం ధర్నా చేపట్టి ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు ప్రధాన కాల్వలు, పంట కాల్వలు నీరు ప్రవహించే పరిస్థితి లేదని ప్రతి సంవత్సరం రైతులు తమ పంటను కాపాడుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైన మేరకు నిధులు కేటాయించి ఆయకట్టు కాల్వల మరమ్మతులు చేపట్టాలన్నారు. స్పందించిన డీఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి కాల్వల మరమ్మతుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పాపటపల్లి కార్యదర్శిపై ఫిర్యాదు

రఘునాథపాలెం, జూన్ 10: మండలంలోని పాపటపల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటరమణపై అసిస్టెంట్ కలెక్టర్ సత్యప్రసాద్‌కు మాజీ సర్పంచ్ దుంపటి నగేశ్, కొందరు గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేశారు. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## రవికుమార్‌కు 'ఆట' అవార్డు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 10: అమెరికా తెలుగు అసోసియేషన్(ఆట) మహాసభల్లో అవార్డును నగరానికి చెందిన చేతన గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెనిగండ్ల రవికుమార్ అందుకున్నారు. దీనిని ఆయనకు ఆట అధ్యక్షుడు బొమ్మినేని మధు అందించారు.

## కృష్ణమూర్తికి పలువురు నివాళి

కొణిజర్ల, జూన్10: మండలంలోని తనికెళ్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పిన్నం కృష్ణయ్య సోమవారం ఖమ్మంలోని స్వగృహంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ నాయకులు కనపర్తి విష్ణుమూర్తి, పెదమల్ల సత్యనారాయణ, డాక్టర్ గడల శ్రీనివాసరావు, పసుమర్తి శంకర్‌రావు, పిన్నం రాంబాబు, అనుగోజు నాగబ్రహ్మంలు కృష్ణయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపా, సానుభూతిని వ్యక్తం చేశారు. కృష్ణయ్య ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో అన్నదానం

వైరారూరల్, జూన్ 10: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలో డాక్టర్ మోదుగు బాలు పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షుడు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, సభ్యులు రంగా సత్యనారాయణ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోదుగు బాలు, రంగా వాసవి, సౌమ్య, స్వామిదాస్, వెంకట్రావమ్మ, సుజాత, ప్రణవి, ప్రైసి, రవి, నరేశ్, భద్రం, వంశీ, ఉపేందర్, ఆశ్రమ నిర్వాహకులు విజయ, వృద్ధులు పాల్గొన్నారు.

## ఖమ్మం మార్కెట్‌లోకి 'హీరో మావ్‌రిక్' బైక్

హీరో మావ్‌రిక్‌బైక్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్

రఘునాథపాలెం, జూన్ 10: ప్రముఖ వాహన తయారీ దిగ్గజ సంస్థ హీరో మోటార్‌కార్ప్ మార్కెట్‌లోకి మరో నూతన బైక్ 'హీరో మావ్‌రిక్'ను ప్రవేశపెట్టింది. నగరంలోని హీరో షోరూంలో దీనిని సోమవారం ప్రముఖ డాక్టర్ కూరపాటి ప్రదీప్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. నగర ప్రముఖులు విష్ణుమొలకల సాయి, కాళ్ల సూర్య, ఖమ్మంపాటి భార్గవ్, వివేకానందరెడ్డి, కృష్ణప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

కొణిజర్ల, జూన్ 10: పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్మికులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఆరు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రతి నెలా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## విద్యాక్షేత్ర స్కూల్ ప్రారంభం

విద్యాక్షేత్ర స్కూల్‌ను ప్రారంభిస్తున్న మేయర్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 10: నగరంలోని మమత ఆసుపత్రి రోడ్డులోగల శ్రీనగర్ కాలనీలో విద్యాక్షేత్ర స్కూల్‌ను మేయర్ పునుకొల్లు నీరజ సోమవారం ప్రారంభించారు. యాజమాన్యం సౌభాగ్యం, డైరెక్టర్ భారతి, కార్పొరేటర్లు వలరాజు, మంజుల నరేంద్ర, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నిర్మల్ హృదయ్ స్కూల్ కరస్పాండెంట్ సాంబశివారెడ్డి, బేబీమూన్ స్కూల్ చైర్మన్ కేసా వీరన్న, ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంతారావు, రవిమారుత్, పార్వతిరెడ్డి, న్యూవిజన్ గోపి పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పల్టీ.. వ్యక్తికి గాయాలు

కూసుమంచి, జూన్ 10: ట్రాక్టర్ పల్టీ కొట్టిన ఘటనలో వ్యక్తికి గాయాలైన ఘటన కూసుమంచి మండలం కోక్యాతండాలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోక్యాతండాకు చెందిన హలావత్ నాగు దుక్కులు దున్నేందుకు వెళుతుండగా ట్రాక్టర్ ములుపు వద్ద అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో నాగుకు గాయాలు కాగా బంధువులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## వేధిస్తున్న వ్యక్తిపై కేసు

రఘునాథపాలెం, జూన్ 10 : తన కోరిక తీర్చాలని వేధిస్తున్న వ్యక్తిపై ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రఘునాథపాలెం పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. సీఐ శ్రీహరి తెలిపిన ప్రకారం.. కోయచలక గ్రామానికి చెందిన ఓ వివాహితను అదే గ్రామానికి చెందిన మాదంశెట్టి రామకృష్ణ కొంతకాలంగా వేధిస్తున్నాడు. దీంతో బాధిత మహిళ పోలీసులను ఆశ్రయించింది.

## బాలకృష్ణ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న బాలకృష్ణ అభిమానులు

సత్తుపల్లి, జూన్ 10: సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక రింగ్‌సెంటర్‌లో నందమూరి యువసేన ఆధ్వర్యంలో బాలకృష్ణ బర్త్‌డే కేక్‌ను కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో నందమూరి యువసేన నాయకులు మట్టా ప్రసాద్, దేవరపల్లి ప్రవీణ్, వేములపల్లి మధు, వల్లభనేని పవన్, కోనేరు నాని, మాగళ్ల భాస్కర్, కొల్లి శ్రీను, అభిమానులు పాల్గొన్నారు.

## ఖమ్మం కొత్త బస్టాండ్‌లో చోరీ

ఖమ్మం, జూన్ 10: ఖమ్మం కొత్త బస్టాండ్‌లో సోమవారం చోరీ జరిగింది. ఉదయం 6:50 గంటల సమయంలో రమాదేవి అనే మహిళ 22వ ప్లాట్‌ఫామ్‌పై విజయవాడ బస్సు ఎక్కింది. కొద్దిసేపటి తర్వాత, తన బ్యాగును ఎవరో చోరీ చేసినట్లు గుర్తించింది. అందులో రూ.6లక్షల విలువైన బంగారపు నగలు ఉన్నట్లుగా ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

## 14, 15 తేదీల్లో సీపీఐ రాజకీయ తరగతులు

ఖమ్మం, జూన్ 10: సీపీఐ రాజకీయ తరగతులు ఈ 14, 15 తేదీల్లో ఖమ్మంలోని జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరుగుతాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీన పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.

## దివ్యాంగుల వసతి గృహంలో ప్రవేశానికి ఆహ్వానం

ఖమ్మం వ్యవసాయం, జూన్ 10: దివ్యాంగుల బాలుర వసతి గృహంలో ప్రవేశానికి 3 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న శారీరక దివ్యాంగ బాలుర నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30వ తేదీ నాటికి కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 95028 75146 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

## వర్షం.. అన్నదాత హర్షం

కూసుమంచిలో వర్షం

కూసుమంచి, జూన్ 10: మండలంలో సోమవారం ఒక మోస్తరు వర్షం కురిసింది. ఇటీవల కురుస్తున్న తొలకరి వర్షాలు రైతుల్లో ఆనందాన్ని కలిగిస్తున్నాయి. ఇప్పటికే దుక్కులు దున్నుకొని సిద్ధంగా రైతులు విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. పొలాలు వేసే రైతులు పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగులు, జనుములు వేసుకొన్నారు. వానాకాలం పంటలు వేసుకోవటానికి సిద్ధం అవుతున్న రైతులకు వర్షం చాలా ఊరటను ఇచ్చింది.

## నల్లా కనెక్షన్ వివరాలు నమోదు

వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

ముదిగొండ, జూన్ 10: మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఇంటింటికి ఉన్న నల్లా నీటి కనెక్షన్ వివరాలను అధికారులు నమోదు చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక యాప్‌లో పంచాయత్‌రాజ్ సిబ్బంది పంపు కనెక్షన్ వివరాలను నమోదు చేస్తున్నారు. నల్లా కనెక్షన్ ఫొటో తీసి ఇతర వివరాలను నమోదు చేసి యాప్‌లో పొందు పరుస్తున్నారు. ఈ ప్రక్రియ పది రోజుల్లో పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించినట్లు సిబ్బంది తెలిపారు.

## రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

వివరాలు పరిశీలిస్తున్న ఆర్డీవో

ముదిగొండ, జూన్ 10: రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గోకినేపల్లి నుంచి చిరుమర్రి వరకు రహదారి నిర్మాణానికి ఇటీవల నిధులు మంజూరు కాగా పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి భూములు కోల్పోతున్న రైతులు తమకు పరిహారం ఇవ్వాలని ఆర్డీవోను కోరారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆర్డీవో గణేష్ రోడు నిర్మాణ ప్రదేశానికి వెళ్లి పరిశీలించి రెవెన్యూ అధికారులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ జరిపి పై అధికారులకు నివేదిక అందజేస్తామని, రైతులకు పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి, సర్వేయర్ ఉమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## నేడు, రేపు సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు

వైరాటౌన్, జూన్ 10: స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో మంగళ, బుధవారాల్లో సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు జరుగుతాయని, శిక్షణా తరగతుల్లో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, చలమల విఠల్, బోడపట్ల రవీందర్ క్లాసులు బోధిస్తారన్నారు. పార్టీ సభ్యులందరూ సకాలంలో కావాలని కోరారు.

## కేవీసీఎం డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే

కళాశాలను పరిశీలిస్తున్న వైరా ఎమ్మెల్యే

వైరాటౌన్, జూన్ 10: వైరాలోని 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కేవీసీఎం డిగ్రీ కళాశాల భవనాలను ఎమ్మెల్యే మాలో